# జనవరి - 2012

## రాజేష్ రోషన్‌కు లతామంగేష్కర్ అవార్డు

లతామంగేష్కర్-2011 అవార్డుకు బాలీవుడ్ సంగీత దర్శకుడు రాజేష్ రోషన్ ఎంపికయ్యారు. చలనచిత్ర రంగంలో విశేష కృషి చేసిన వారికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తుంది.

## 2011 సాహస బాలల అవార్డులు

2011 సంవత్సరానికి జాతీయ సాహస బాలల అవార్డులకు 24 మంది బాలబాలికలు ఎంపికయ్యారు. ఇందులో 8 మంది బాలికలు, 16 మంది బాలురు . వీరిలో మన రాష్ట్రానికి చెందిన శివ ప్రసాద్, అమర ఉదయ్ కిరణ్ కూడా ఉన్నారు. మరణానంతరం ఐదుగురికి ఈ గౌరవం దక్కింది. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ జనవరి 23న ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. వివరాలు..

**గీతాచోప్రా అవార్డు:** ప్రతిష్టాత్మక ఈ అవార్డు గుజరాత్‌కు చెందిన మిట్టల్ మహేంద్ర బాయ్ పటాడియా (13)కు చీలభించింది. సాయుధ దొంగల దోపిడిని అడ్డుకున్నందుకు ఈ పురస్కారం దక్కింది.

**సంజయ్ చోప్రా అవార్డు:** దహనమవుతున్న వ్యాన్ నుంచి సహచర విద్యార్థులను రక్షించినందుకుగాను.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓమ్ ప్రకాష్ యాదవ్(12)కు ఈ పురస్కారం దక్కింది. ఈ పురస్కారాలను ఇండియన్ కౌన్సిల్ ఫర్ చిల్డ్రన్ వెల్ఫేర్ (ఐసీసీడబ్ల్యూ) 1957లో ప్రారంభించింది. పురస్కార గ్రహీతలకు ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం దక్కుతుంది.

## జానుమద్దికి లోక్‌నాయక్ పురస్కారం

ప్రముఖ సాహితీవేత్త జానుమద్ది హనుమ శాస్త్రికి 'లోక్‌నాయక్ పురస్కారా'న్ని జనవరి 21న విశాఖపట్నంలో ప్రదానం చేశారు. లోక్‌నాయక్ ఫౌండేషన్ బహూకరించే ఈ అవార్డు కింద రూ. 1.25 లక్షల నగదును అందజేస్తారు.

## షేక్ హసీనాకు త్రిపుర వర్సిటీ డాక్టరేట్

బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనాకు త్రిపుర కేంద్రీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

## సిర్కార్‌కు బ్రిటిష్ మ్యూజియం అవార్డు

కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి జవహర్ సిర్కార్‌కు బ్రిటిష్ మ్యూజియం అవార్డు లభించింది. భారత్‌లో మ్యూజియం సంస్కరణలకు చూపిన చొరవకు గుర్తుగా ఆయనకు ఈ పురస్కారం దక్కింది. భారత

కళలతో బ్రిటిష్ మ్యూజియం 250 ఏళ్లకుపైగా సంబంధాలు కలిగి ఉంది.

## ఇన్ఫోసిస్ పురస్కారాలు- 2011

ఇన్ఫోసిస్-2011 పురస్కారాలను జనవరి 9న బెంగళూరులో బహూకరించారు. అవార్డు కింద బంగారు పతకం, రూ. 50 లక్షల నగదు అందజేస్తారు.

వివరాలు..

ఇంజనీరింగ్-కంప్యూటర్ సైన్స్: ప్రొ॥ కళ్యాణ్ మోయ్‌దేబ్(ఐఐటీ-కాన్పూర్);

లైఫ్ సైన్సెస్: ఇమ్రాన్ సిద్ధికి(సీసీఎంబీ-హైదరాబాద్);

మ్యాథమెటిక్స్: కన్నన్ సౌందరరాజన్(మ్యాథమెటిక్స్ రీసెర్చ్ సెంటర్-స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ);

ఫిజికల్ సైన్సెస్: ప్రొ॥ శ్రీరామ్ రామస్వామి(ఐఐఎస్‌సీ-బెంగళూరు);

సోషల్ సైన్సెస్: రఘురామ్ జి.రాజన్(యూనివర్సిటీ ఆఫ్ చికాగో);

పొలిటికల్ సైన్సెస్- ఇంటర్నేషనల్ రిలేషన్స్: ప్రతాప్ భాను మెహతా(సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్-న్యూఢిల్లీ);

## ఉత్తమ స్టీల్ ప్లాంట్-భిలాయ్ స్టీల్

ఉత్తమ సమీకృత ఉక్కు ప్లాంటుగా 2009-10కిగాను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా(సెయిల్)కు చెందిన భిలాయ్ స్టీల్ ప్లాంట్ ప్రధానమంత్రి ట్రోఫీని దక్కించుకుంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ రన్నరప్‌గా నిలిచింది. ఉత్తమ ప్లాంట్ పురస్కారం కింద రూ. కోటి అందజేస్తారు. ఉక్కు ప్లాంట్లకు పురస్కారాలను ప్రదానం చేసే విధానాన్ని 1992లో అప్పటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు ప్రవేశపెట్టారు.

## గోల్డెన్ గ్లోబ్ అవార్డులు

69వ గోల్డెన్ గ్లోబ్ అవార్డులను జనవరి 15న అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లో ప్రదానం చేశారు. వివరాలు..

ఉత్తమ చిత్రం: ది డిసెండెంట్స్

ఉత్తమ నటుడు: జార్జ్ క్లూనే (ది డిసెండెంట్స్)

ఉత్తమ నటి: మెరిల్ స్ట్రీప్ (ది ఐరన్ లేడీ)

ఉత్తమ దర్శకుడు: మార్టిన్ స్కోర్సెస్ (హ్యూగో)

ఉత్తమ విదేశీ భాషా చిత్రం: ది సెపరేషన్ (ఇరాన్)

w

## వేంకటేశ్ వర్మకు ఎస్.కె.సింగ్ అవార్డు

భారత్–అమెరికా అణు ఒప్పందంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ దౌత్యవేత్త డి.బాల వేంకటేశ్ వర్మకు శైలేంద్ర కుమార్(ఎస్.కె.) సింగ్ అవార్డును యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ జనవరి 6న బహూకరించారు. ఇండియన్ ఫారెన్ సర్వీస్‌లో చేసిన కృషికి ఈ పురస్కారాన్ని అందజేస్తారు.

## నితీష్ కుమార్‌కు గేట్స్ ఇన్నోవేషన్ అవార్డు

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గేట్స్ వాక్సిన్ ఇన్నోవేషన్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆ రాష్ట్రంలో 2005లో 18.6 శాతంగా ఉన్న ఇమ్యునైజేషన్ కార్యక్రమం 2010 నాటికి 70 శాతానికి చేరుకోవడం, శిశు మరణాల సంఖ్య తగ్గడం, గత 15 నెలల్లో ఒక్క పోలియో కేసు నమోదు కాకపోవడం వంటి అంశాలు నితీష్‌కు అవార్డు దక్కేలా చేశాయి. పురస్కారం కింద 2,50,000 డాలర్లు (రూ.1.3 కోట్లు) బహూకరిస్తారు.

## సాయినాథ్‌కు చందూర్ అవార్డు

ప్రముఖ జర్నలిస్ట్ పాలగుమ్మి సాయినాథ్‌కు 'ఎన్.ఆర్. చందూర్ జగతి' అవార్డు లభించింది. తొలిసారిగా అందజేస్తున్న ఈ పురస్కారాన్ని ప్రముఖ రచయిత, జగతి పత్రిక సంపాదకులు ఎన్.ఆర్.చందూర్ పేరిట నెలకొల్పారు.

## నాయర్‌కు భారత్ సేవక్ సమాజ్ అవార్డు

ప్రధానమంత్రి సలహాదారు టి.కె.ఎ.నాయర్‌కు 'గుల్జారీలాల్ నందా భారత్ సేవక్ సమాజ్' అవార్డును డిసెంబర్ 30న కేరళ ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ ప్రదానం చేశారు. కేరళ రాష్ట్ర అభివృద్ధి కోసం నాయర్ చేసిన కృషికి ఈ పురస్కారం దక్కింది.

## వెంకట్రామన్‌కు నైట్‌హుడ్

భారత సంతతి శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత వెంకట్రామన్ రామకృష్ణన్ బ్రిటన్‌కు చెందిన 'నైట్ హుడ్' పురస్కారానికి ఎంపికయ్యారు. మాలిక్యులర్ బయాలజీలో చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ అవార్డు దక్కింది. బ్రిటన్ రాచరికం ప్రదానం చేసే అత్యుత్తమ వ్యక్తిగత పురస్కారాల్లో నైట్‌హుడ్ ఒకటి. ఈ గౌరవం దక్కిన వారిని 'సర్' అని సంబోధిస్తారు. కణ జీవశాస్త్రంలో పరిశోధనలకుగానూ వెంకట్రామన్‌కు 2010లో నోబెల్ బహుమతి లభించింది. ఈయన తమిళనాడులోని చిదంబరంలో జన్మించారు.